## స్త్రీలపట్ల యేసు ఎలా ప్రవర్తించాడు?

Key Term
**Redeemer**
Jesus bought back God's ideal

ఆయన వారిని ఎంతో విలువైనవారుగాను నమ్మకస్థులైన సహోదరీలుగాను ఎంచుకున్నాడు. దేవుని రాజ్యపరమైన వాస్తవప్రేమతో యూదా సాంప్రదాయానికి భిన్నమైనరీతిలో ఆయన స్త్రీలను ప్రేమిం  చాడు, ఆదరించాడు, గౌరవించాడు. ఆయన రక్తము పాపమును జయించి, ఆయన పునరుత్థానము మరణాన్ని ఓడించింది. పతనమైపోయిన మానవాళి నుండి ఒక **విమోచింపబడిన కుటుంబము** ఉద్భవించింది.

## యేసు ముఖ్యమైన మూలరాయి

**యోహాను 4:42**
యేసు బావివద్ద సమరయ స్త్రీతో మాట్లాడాడు. ఆమెతో వేదాంతమును పంచుకున్నాడు. ఆయనే మెస్సీయాయని మొదటిసారిగా తన్నుతాను ఆమెకు బయలుపరుచుకున్నాడు. ''నేనే'' అనే గంభీర స్వరంతో ఆమెను దర్శించాడు. పిమ్మట ఆమె వెంటనే తన గ్రామానికి గొప్ప సువార్తీకురాలుగా మారిపోయింది. ఈ సందర్భములో యేసు అనేక స్త్రీపరమైన జాతిపరమైన పాపపరమైన సాంప్రదాయ పరమైన అడ్డంకులను, పవిత్రమైన ప్రేమతోను దేవునివాక్యముతోను అధికమించాడు.

**లూకా10:38-42**
మరియ యేసు పాదములవద్ద కూర్చుంది. యూదా సాంప్రదాయం స్త్రీలు ''తోరా''ను నేర్చుకొనుట నిషేదించింది. మరియ ప్రభువు పాదములయొద్ద కూర్చుండుట శిష్యత్వపుస్థాయిని సూచిస్తున్నది. శిష్యులు తాము నేర్చుకున్నది బోధించాలి. మరియ కూడా బోధకురాలుగా వుండుటకు యేసు పాదములయొద్ద కూర్చుని నేర్చుకొనుట విశేషం!

**లూకా 13:10-17**
సహజంగా సమాజమందిరాలలో స్త్రీలు వెనుకవైపున కూర్చోవాలి. అయితే యేసు ఒక స్త్రీని తన ముందుకు రమ్మని పిలిచాడు. ఆమెవచ్చి స్వస్థపరచబడి ''అబ్రహాము కుమార్తెగా'' పిలువబడింది. ' 'అబ్రహాము కుమారుడు'' అనే పదము వాడుకులో వుండేది కాని ''అబ్రహాము కుమార్తె'' అని ఎన్నడూ వుపయోగించేవారుకాదు. అయితే యేసు ఈ పదజాలముతో ఆ స్త్రీకున్న గొప్పతన్నాన్ని అర్హతను తెలియచేసాడు.

**లూకా 11:17-27**

యేసు  మార్తతో గొప్ప వేదాంతపరమైన విషయాలను లాజర్ మరణ సమయంలో చర్చించాడు. యేసు తానే పునరుత్థానమును జీవమును అనే నమ్మశక్యముకాని గొప్ప సత్యాన్ని తన శిష్యులకు కాక మార్తకు తెలియచేసాడు. ఆ సమయంలో మార్తకూడా పేతురువలె విశ్వాసపూరితమైన మాటలను మాట్లాడింది. దేవుడు కేవలం పురుషులకు మాత్రమేగాక స్త్రీలకుకూడా తన అమూల్యమైన సత్యాలను తెలియచేసేవాడుగా వున్నాడు.

**లూకా 11:27-28**

ఆ సమూహములో అక్కడున్న ఒక స్త్రీ ఆయనను చూచి "నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తన్యములును ధన్యములైనవి" అని యూదా బోధకుల యొక్క ఆశీర్వచనము పలికింది. అయితే యేసు ఈ సాంప్రదాయక విశ్వాసపు మాటను సరిచేస్తూ.. "దేవుని వాక్యమును విని దానిని గైకొను వారు మరి ధన్యలని" పలికాడు. కేవలం పిల్లలపట్ల శ్రద్ధకలిగిన స్త్రీలు మాత్రమే కాక ప్రతి ఒక్కరూ కూడా దేవుని వాక్యముద్వారా ఆశీర్వదించబడుతారని యేసు ప్రబోధించాడు!

**యేసు తన జీవితములోని**

**నాలుగు ప్రాముఖ్యమైన విషయాలలో స్త్రీలను ఎంతగానో ప్రశంసించాడు:**

**యేసు పుట్టుక -**

మరియ తన్ను గర్భమందు మోసి, జన్మనిచ్చి, శ్రద్ధాసక్తితో పెంచిపెద్ద చేసింది.

**యేసు భూస్థాపన కొరకైన అభిషేకము -**

అత్యంత ఖరీదైన అత్తరుతో ఆయనను అభిషేకించిన స్త్రీ. ఈమె నిత్యము పొగడబడేదిగా వున్నది.

**యేసు మరణము -**

దు:ఖముతో సిలువ వద్ద నిలువబడిన నమ్మకస్థులైన స్త్రీలు.

**యేసు పునరుత్థానము -**

యేసు మృతదేహాన్ని ఘనపరచుటకై సమాధివద్దకు వచ్చిన స్త్రీలు. యేసు తన పునురుత్థాన సందేశాన్ని మగ్ధలేనె మరియకు అందించాడు.

**ముగింపు**

యేసు స్త్రీలకు పురషులపై  ఆధిపత్యమివ్వలేదు.  కాని పురుషులతో సమాంతరస్తితిని కల్పించాడు. యేసు, దేవుని గుణలక్షణాలతో కూడిన ఒక నూతన నైతిక సామ్రాజ్యాన్ని స్థాపించాడు. యేసు తన మరణ పునరుత్థానముల ద్వారా "విమోచన కుటుంబానికి" పునర్జీవం పోసాడు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?